## కార్గో పోర్టర్ల ఆందోళన

పాల్వంచ, నవంబర్ 14: ఆర్‌టీసీ కార్గో పోర్టర్లు తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా రెండోరోజు గురువారం పాల్వంచ బస్టాండ్‌లో ఆందోళన నిర్వహించారు. నాయకులు మారుతి, భాస్కర్, శ్రీనివాస్, యెల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాచ్ ఉమన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, నవంబర్ 14: పాల్వంచలోని కేజీబీవీలో నైట్ వాచ్ ఉమన్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శ్రీరాంమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసున్న వారు ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

## ఈ-ఆఫీస్ అప్లికేషన్‌పై అవగాహన

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 14: సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఈ-అప్లికేషన్‌పై గురువారం అన్ని శాఖల జీఎంలకు, అధికారులకు డైరెక్టర్ (ఆపరేషన్స్) సత్యనారాయణరావు, సింగరేణి భవన్ నుంచి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ మేనేజర్ హరప్రసాద్, జీఎంలు సుబ్బారావు, ఎం.సుబ్బారావు, దామోదర్‌రావు, రాంకుమార్‌రావు, నారాయణరావు పాల్గొన్నారు.

## 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బూర్గంపహాడ్, నవంబర్ 14: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బూర్గంపహాడ్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సారపాకలో తనిఖీలు నిర్వహించగా ఆటోలో తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడడంతో వాటిని స్టేషన్‌కు తరలించి ఆటో డ్రైవర్‌పై కేసునమోదు చేశారు.

మణుగూరు టౌన్: వివిధ వేషధారణలో విద్యార్థులు, మణుగూరు టౌన్: సాంస్కృతిక కార్యక్రమాలు, చర్ల: శ్రీవాణీ విద్యానికేతన్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

ఇల్లెందు: మాట్లాడుతున్న ఎంఈవో స్వామి

## పిల్లలు పండుగ చేసుకున్నారు..!

ఔను..! పిల్లలు పండుగ చేసుకున్నారు..!! నవంబర్ 14వ తేదీని మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజు. ఆయనకు పిల్లలంటే ఎంతో ప్రేమ. అందుకే, ఆయన జయంత్యుత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. కేవలం తమకు మాత్రమే పరిమితమైన ఈ పండుగ రోజున.. పిల్లలంతా ఆటపాటలతో గడిపారు. ఆటలు, సాంస్కృతిక, విద్యావిషయక పోటీల విజేతలు బహుమతులు అందుకున్నారు.

**- 'నమస్తే' నెట్‌వర్క్**

రామవరం: బహుమతులు అందుకుంటున్న చిన్నారులు

భద్రాచలం: సెయింట్‌పాల్స్ పాఠశాలలో, భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో..

పాల్వంచ: శేఖరం బంజర పాఠశాలలో చిన్నారుల వేషధారణ

అన్నపురెడ్డిపల్లి: ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు; చండ్రుగొండ: అంబేద్కర్ కాలనీ పాఠశాలలో, లక్ష్మీదేవిపల్లి: క్రీడాసామగ్రి అందుకుంటున్న విద్యార్థులు, చుంచుపల్లి: చాచా నెహ్రూకు నివాళి

అశ్వారావుపేట రూరల్: విగ్రహాలను ఆవిష్కరించిన ఎంఈవో, పాల్వంచ: జాతీయ నాయకుల వేషధారణతో చిన్నారులు, మణుగూరు టౌన్: విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

## 'నమస్తే' కథనానికి స్పందన

రామవరం, నవంబర్ 14: మండలంలోని ధన్బాద్ పంచాయతీ మాయాబజార్‌లో తాగునీటి కోసం ప్రజలు మూడు రోజులుగా పడుతున్న ఇక్కట్లను పరిష్కరించాలంటూ 'నమస్తే తెలంగాణ' లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ట్యాంకర్ ద్వారా నీటిని తెప్పించి అందించారు.

నీటిని పట్టుకుంటున్న మహిళలు

## సెక్యూరిటీ గార్డుకు ఆర్థిక సాయం

ఇల్లెందు రూరల్, నవంబర్ 14: సింగరేణి ఇల్లెందు ఏరియా సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు గోపాలకృష్ణ, మూడు నెలల క్రితం ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి విధులకు హాజరుకావడం లేదు. ఆర్థికంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న ఆయన కుటుంబానికి తోటి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది గురువారం రూ.18,500 జమ చేసి, ఇల్లెందు ఏరియా ఓఎస్‌డీ కృష్ణయ్య, జీఎం జాన్ ఆనంద్ ద్వారా అందజేశారు. ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, కార్మిక నాయకులు వెంకటేశ్వర్లు, వీరన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఓఎస్‌డీ, జీఎం

## విజేతలకు అభినందన

అశ్వారావుపేట, నవంబర్ 14: సిరిసిల్లలోని బాబూ జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల సాంస్కృతిక, సాహిత్య పోటీలు జరిగాయి. అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచారు. వీరిని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.మధుసూదన్ రెడ్డి, డాక్టర్ టి.పావని తదితరులు అభినందించారు.

ప్రశంసాపత్రాలు, బహుమతులతో విజేతలు

## కొనసాగుతున్న రిలే దీక్షలు

పాల్వంచ, నవంబర్ 14: తమకు బూడిద సేల్ టెండర్లు ఇవ్వాలన్న డిమాండుతో కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత గ్రామాల గిరిజనులు కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 9వ రోజుకు చేరాయి. ధర్మసోత్ చందర్‌లాల్, భూక్యా చందూనాయక్, బట్టు రవి, వీరన్న, కృష్ణ, జవహర్, అశోక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో దీక్ష చేస్తున్న గిరిజనులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, CHEVA SRINIVASA RAO CHANGED MY NAME AS CHAVA SRINIVASA RAO S/O. CHAVA SUBBA RAO, R/O. H NO. 9-1-10/2, BANK COLONY, ODDUGUDEM, PALWANCHA- 507115, BK DIST, TG.
Kmm
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## మధుమేహంపై అవగాహన

రామవరం, నవంబర్ 14: మధుమేహ వ్యాధిపై సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజు గురువారం అవగాహన కల్పించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ డిస్పెన్సరీ డాక్టర్ పరశురాములు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, డీజీఎం శివకేశవరావు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పరిశీలన

చండ్రుగొండ, నవంబర్ 14: చండ్రుగొండలో గురువారం సమగ్ర కుటుంబ సర్వేను మండల ప్రత్యేకాధికారి సంజీవరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకే సహకార వారోత్సవాలు

పాల్వంచ రూరల్: సొసైటీ కార్యాలయంలో పతాకావిష్కరణ, చుంచుపల్లి: జెండా ఎగురవేసి మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ మండె

పాల్వంచ రూరల్, నవంబర్ 14: రైతుల శ్రేయస్సు కోసమే సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని పాల్వంచ సొసైటీ, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా స్థానిక కార్యాలయంలో గురువారం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. డైరెక్టర్లు రామమోహన్‌రావు, కనగాల నారాయణరావు, పాపారావు, జనార్దన్‌రెడ్డి, మైనేని వెంకేశ్వరావు, మధుసూధన్‌రావు, కిషన్, సీఈవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**చుంచుపల్లిలో..**

చుంచుపల్లి, నవంబర్ 14: స్థానిక సొసైటీ కార్యాలయంలో వేడుకలను చైర్మన్ మండె వీరహన్మంతరావు ప్రారంభించారు. జెండా ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ భూక్యా రాంబాబు, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోత్ చందర్, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, సెక్రటరీ పాండ్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

**అన్నపురెడ్డిపల్లిలో..**

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14: మండలంలోని గుంపెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాలు జరిగాయి. సహకార సంఘం అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. వైస్ చైర్మన్ నల్ల మోతు వెంకటనారాయణ, సీఈవో సున్నం వెంకటేశ్వర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**అశ్వారావుపేటలో..**

అశ్వారావుపేట, నవంబర్ 14: స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద వేడుకలను అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ గురువారం నిర్వహించారు. రైతుల భాగస్వామ్యంతో సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కలిసి పని చేస్తుందన్నారు. సీఈవో మానేపల్లి విజయ్‌బాబు, పాలకవర్గ సభ్యులు బత్తిన పార్థసారథి, సిబ్బంది సత్తెనపల్లి సాయి అనిల్ కుమార్, గిరి పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 14: బేతంపూడి సొసైటీలో వేడుకలను చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు గురువారం నిర్వహించారు. డైరెక్టర్లు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న లక్కినేని సురేందర్‌రావు, అన్నపురెడ్డిపల్లి: జెండాకు వందనం చేస్తున్న సొసైటీ సిబ్బంది

## కల్చరల్ మీట్ ప్రారంభం

రామవరం, నవంబర్ 14: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కంపెనీ స్థాయి కల్చరల్ మీట్‌ను ఏరియా జీఎం శాలెంరాజు గురువారం స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో ప్రారంభించారు. ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, డీజీఎం శివకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి చర్యలు

### డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 14 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. 71వ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకుల వృద్ధిలో సొసైటీల పాత్ర ఎంతో కీలకమన్నారు. మారుమూల గ్రామాల రైతులకు సహకార సంఘాలు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. సహకార శిక్షణ కేంద్రం వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, సహకార అధికారులు భూమయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, డీసీసీబీ సీఈవో జీ వసంతరావు, డీఆర్‌వోఎస్‌డీ అవధానుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అభికారులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

మామిళ్లగూడెం, నవంబర్ 14 : వికారాబాద్ కలెక్టర్, ఇతర అధికారులపై దాడులు చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివిధశాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మధ్యాహ్నం భోజన సమయంలో వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్‌జైన్, వివిధశాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి యావత్ ఉద్యోగ సమాజంపై జరిగిన దాడిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందించారు.

## రైతు వేదికల్లోనే తేమశాతం నిర్ధారణ పరీక్షలు

ఖమ్మం రూరల్, నవంబర్ 14: సీసీఐ కేంద్రాలకు పంటను తీసుకొచ్చే రైతుల సౌకర్యార్థం రైతు వేదికల్లోనే తేమశాతం పరీక్షలు చేసుకునే వెసులుబాటు వ్యవసాయశాఖ కల్పించిందని సీసీఐ కేంద్రాల పర్యవేక్షకుడు, ఖమ్మం డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు కొంగర వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని గుర్రాలపాడు జీఆర్‌ఆర్, తల్లంపాడులోని సాయి బాలాజీ జిన్నింగ్ మిల్లుల వద్ద ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు తీసుకొచ్చిన పత్తిపంటలో సీసీఐ, మార్కెట్ కమిటీ సిబ్బందితో కలిసి తేమశాతం నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఉమానగేష్, ఏఈవోలు ఆదర్శ్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల వినతి

రఘునాథపాలెం, నవంబర్ 14 : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ సృజనకు వినతిపత్రం అందజేశారు. జీపీ వర్కర్ల జీతాలు తక్షణం విడుదల చేయాలన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఐఎన్‌టీయూసీ నాయకుల వినతి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 14: సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ సీహెచ్‌పీలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరజన్ కొత్తగూడెం ఏరియాలో వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రతి నెలా జీతం ఇప్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులతో పాటుగా కుటుంబ సభ్యులుగా వైద్య సదుపాయం కల్పించాలని తదితర సమస్యలతో వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కార ప్రదానం

బోనకల్లు, నవంబర్ 14 : మండలంలోని గోవిందాపురం-ఎల్ ఉన్నత పాఠశాలలో మల్లెల సావిత్రిమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లెల లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు ప్రతిభా పురస్కారం ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పదోతరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిఏటా రూ.20 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, నవంబరు 14: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ , జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనాన్ని నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయంలో దేవస్థానం సామవేద పండితులు సన్యాసి శర్మ కార్తీక పురాణ విశిష్టతను వివరించి మహిళలచే లలిత సహస్రనామ పారాయణం, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించారు.

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

## ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతులు ప్రారంభం

తరగతి గదులను ప్రారంభిస్తున్న ఐటీడీఏ డీడీ మణెమ్మ

బూర్గంపహాడ్, నవంబరు 14: బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం, నవంబర్ 14: మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని తుమ్మలచెరువు, చింతలచెరువు, తీగల చెరువుల్లో మత్స్యకారులకు చేపపిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ఉచితంగా అందించే చేప పిల్లలను మత్స్యకారులు చెరువుల్లో పెంచుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం మండలంలోని ఆనందపురంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పని చేసే వారికే పదవులు

బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో కన్వీనర్లను సన్మానిస్తున్న నాయకులు

దుమ్ముగూడెం, నవంబరు 14: పార్టీలో పనిచేసే వారికే పదవులు వస్తాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. గురువారం మండలంలోని గంగోలు గ్రామంలో జరిగిన నూతన కమిటీ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదల అభివృద్ధి కోసం మరింతగా కష్టపడి పని చేయాలని ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎండీ జానీపాషాను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బిలపాటి లక్ష్మణరావు, బిలపాటి రాజు, డేగల సుధాకర్, కాలువ పూర్ణయ్య, రామిరెడ్డి, గంగరాజు, కుమ్మరికుంట సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీర్ల సంఘం కమిటీ ఎన్నిక

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సీఈ

పాల్వంచ, నవంబర్ 14: తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. బ్రాంచి సెక్రటరీగా ఉమామహేశ్వరరావు, ట్రెజరర్‌గా చంద్రకళాధర్, మహిళా ప్రతినిధిగా పావని, అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రదీప్, దివాకర్, మధుసూధన్, రామారావు, లక్ష్మి, సెంట్రల్ కమిటీ మెంబర్లుగా శ్రీనివాసరావు, రాజబాబు ఎన్నికయ్యారు. ఈ కమిటీని సీఈ అభినందించారు.

## మిడ్డే మీల్స్ చార్జీల పెంపునకు వినతి

ఇల్లెందు రూరల్, నవంబర్ 14: మిడ్డే మీల్స్ చార్జీలు పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బయ్య అభిమన్యు గురువారం ఎంఈవో స్వామికి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు అరుణ్, అభిషేక్, లెనిన్, ఉదయ్, రాహుల్, వంశీ, మధు, పవన్, అజయ్ పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయానికి సీ ట్రైజ్ కుర్చీ సెట్ల వితరణ

వితరణగా అందజేసిన కుర్చీలు

పర్ణశాల, నవంబర్ 14: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల దేవాలయానికి భద్రాచలానికి చెందిన పసుపులేటి సూర్యారావు, అతని కుమారుడు శ్రీనివాసరావులు గురువారం మూడు సీ ట్రైజ్ కలిగిన నాలుగు కుర్చీ సేట్లను గురువారం ఆలయ ముఖ్య అధికారి అనీల్‌కుమార్‌కు అందజేశారు.